TELGU:Layout 1 03/11/11 1:15 PM Page 1



# వివిధ మానవహక్కుల అంశాలపై పోలీసు సిబ్బందికి మార్గదర్శకాలు

सर्वे भवन्तु सुखिनः

## జాతీయ మానవహక్కుల కమిషన్
భారతదేశం

TELGU:Layout 1 03/11/11 1:15 PM Page 2

# వివిధ మానవహక్కుల అంశాలపై పోలీసు సిబ్బందికి మార్గదర్శకాలు

सर्वे
भवन्तु सुखिनः

జాతీయ మానవహక్కుల కమిషన్
ఫరీద్‌కోట్ హౌస్, కోపర్నికస్ మార్గ్,
న్యూఢిల్లీ-110 001

TELGU:Layout 1 03/11/11 1:15 PM Page 3

# Guidelines for Police Personnel on Various Human Rights Issues (In Telugu)

**First Edition:** 10 December 2010
© 2010 National Human Rights Commission

**National Human Rights Commission**
Faridkot House, Copernicus Marg, New Delhi-110 001

**Printed at: Shri Ganesh Associats**
C-83/11, Street No. 7, Mohanpuri, Moajpur, Delhi - 110 053

# విషయ సూచిక


| ప.సం. | అధ్యాయం | పేజీ నెం. |
|---|---|---|
| | ముందుమాట | **1-3** |
| **1**) | చట్టబద్ధ నిర్బంధం (అరెస్ట్) | **4-9** |
| **2**) | నిర్బంధం (డిటెన్షన్) | **10-12** |
| **3**) | మహిళల పరిరక్షణ | **13-15** |
| **4**) | బాలల పరిరక్షణ | **16-19** |
| **5**) | ఎస్సీ / ఎస్టీల హక్కుల పరిరక్షణ | **20-22** |
| **6**) | వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ | **23-24** |
| **7**) | మైనారిటీల హక్కుల పరిరక్షణ | **25-27** |
| **8**) | వెట్టిచాకిరీ / బలవంతపు నౌకరీ మరియు పోలీసింగ్ | **28-29** |
| **9**) | ఎన్‌కౌంటర్లు | **30-32** |
| **10**) | ఉగ్రవాదం మరియు పోలీసింగ్ | **33-36** |

TELGU:Layout 1 03/11/11 1:15 PM Page 5

# ముందుమాట

పోలీసు కార్యకలాపాలు, మానవ హక్కుల అంశాలు రాజ్యానికి, అదేవిధంగా పౌరులకు అతిముఖ్యమైనవని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్.హెచ్.ఆర్.సి) పరిగణిస్తోంది.

ఈ రోజుల్లో పోలీసుల పాత్ర చట్టాన్ని సంరక్షించడం, నేర నిరోధం, నేర విచారణలకన్నా మించి విస్తరించింది. పోలీసుల ప్రాతిపదిక మానవ హక్కులతోపాటు మానవ జీవితాన్ని, ఆస్తులను పరిరక్షించడంతో పాటు, మైనారిటీలు, సమాజంలోని పేద వర్గాలు, మహిళలు మొదలైనవారి పట్ల విచక్షణను రూపుమాపే లక్ష్యంతో ఏర్పడిన ముఖ్యమైన సాంఘిక చట్టాలను అమలుచేస్తారని భావింపబడుతున్నారు. పోలీసులకు నిర్ధిష్టమైన మానవ హక్కుల గురించి స్పష్టత ఉన్నప్పుడే ఈ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. వారి విధుల స్వభావరీత్యా

నేర బాధితులతోపాటు చట్టంతో ఘర్షణపడుతున్నవారితో కూడా వ్యవహరించవలసి ఉంటుంది. అందువల్ల పోలీసులకు వ్యక్తుల హక్కులపట్ల తప్పనిసరిగా అవగాహన ఉండాలి. వారి విధులను నిర్వహిస్తూనే సమాజంలోని అణగారిన వర్గాలవారి హక్కుల గురించి తెలుసుకోవాలి, గౌరవించాలి.

విశాల దృక్పథంతో పరిశీలిస్తే... మానవ హక్కులను గౌరవించడం హక్కుల అంశం మాత్రమే కాదు, చట్టాన్ని సమర్ధవంతంగా అమలుచేయడంలో వాస్తవంగా పోలీసులకు సహాయపడుతుంది.

పోలీసు బలగంలో కానిస్టేబుళ్ళు అధికంగా ఉంటారు. మానవ హక్కుల తొలి పరిరక్షకులుగా తరచూ వారే నిలుస్తారు. ఎన్.హెచ్.ఆర్.సి. ప్రచురిస్తున్న ఈ మార్గదర్శకాలు కానిస్టేబుళ్ళకు ప్రధానంగా ఉపయోగపడతాయి. వారి కర్తవ్యాలను సమర్ధవంతంగా నిర్వహించడానికి దోహదపడాలన్నదే

ఈ పుస్తకంలోని విషయ రూపకల్పన, మొదటి కొన్ని అధ్యాయాల రచన, సంకలనం కోసం చేసిన విశేష కృషిని ఎన్.హెచ్.ఆర్.సి. ప్రశంసిస్తోంది. పరిశోధన విభాగంలోని అధికారులు ఇతర అధ్యాయాల రచనకు కృషిచేశారు. ఈ ప్రాజెక్ట్‌ను శ్రీ సతీందర్ పాల్ సింగ్, ఐ.పి.ఎస్. డిఐజి, ఎన్‌హెచ్‌ఆర్‌సి పర్యవేక్షణలో చేపట్టారు. డైరెక్టర్ జనరల్ (పరిశోధన) శ్రీసునీల్ కృష్ణ, ఐ.పి.ఎస్ సమగ్ర మార్గదర్శకత్వం వహించారు.



**పి.సి.శర్మ**

సభ్యుడు,

జాతీయ మానవ హక్కుల కమిషన్

10 డిసెంబర్

# అధ్యాయం-1

## చట్టబద్ధ నిర్బంధం (అరెస్ట్)

వ్యక్తులను నిశ్చిత సందర్భాలలో నిర్బంధించేందుకు చట్టం పోలీసులకు అధికారమిస్తోంది. దీనికోసం అవసరమైతే బలప్రయోగం చేయవచ్చు. (నేరశిక్షా స్మృతి సెక్షన్ 46)

వివిధ అధ్యయనాల్లో వెల్లడైన అంశాలు ఏమిటంటే. నిరోధక నిర్బంధాలు, చిల్లర నేరాలకు అరెస్టులు చాలా ఎక్కువ. విచారణ ఖైదీల శాతం అసాధారణ స్థాయిలో ఉంది. దీనికి కారణం వీరిలో అధికులు జామీను (బెయిలు)ను దాఖలు చేయలేకపోవడం, హామీని సమర్పించలేకపోవడమే. (భారత శాసన పరిశీలన కమిషన్ అరెస్ట్‌కు సంబంధించిన చట్టంపై సంప్రదింపుల పత్రం, నవంబరు 2000)

అరెస్ట్, నిర్బంధం వ్యక్తి పరువు ప్రతిష్ఠలకు గణింప శక్యంకాని నష్టాన్ని కలిగిస్తాయి. అవసరం లేకుండా అరెస్ట్

1. Section 46 of Cr PC
2. Law Commission of India-Consultation paper on Law relating to arrest, Nov 2000

కాబడినవారికి పరిహారం చెల్లించే మార్గమేదీ మన వ్యవస్థలో లేకపోవడం దురదృష్టకరం.

## చేయవలసినవి

1. శాసనము ద్వారా స్థాపితమైన సంవిధానం ద్వారా తప్ప, ఏ వ్యక్తీ తన జీవించే హక్కు లేదా వ్యక్తి స్వేచ్ఛను కోల్పోకుండా జాగ్రత్త వహించాలి. (భారత రాజ్యాంగం, అధికరణ 21)

2. అరెస్ట్ చేసే పోలీసు అధికారి యొక్క గుర్తింపు నేమ్ ప్లేట్, ర్యాంక్‌ల ద్వారా స్పష్టంగా వెల్లడయ్యేలా జాగ్రత్త వహించాలి. (అరెస్ట్‌పై మార్గదర్శకాలు: డి.కె.బసు వర్సెస్ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఏ.ఐ.ఆర్. 1997 ఎస్.సి. 610)

3. అరెస్ట్‌కు కాబడే వ్యక్తికి అరెస్ట్‌కు సంబంధించిన సంపూర్ణ వివరాలు లేదా కారణాలను తెలియచేసినట్లు ధ్రువపరచుకోవాలి. (భారత రాజ్యాంగం, అధికరణ 22)

4. అరెస్ట్‌కు సంబంధించిన యథార్థాన్ని, నిర్బంధించిన ప్రదేశం వివరాలను అరెస్ట్ కాబడిన వ్యక్తి యొక్క

బంధువు /స్నేహితునికి తెలియజేసినట్లు ధ్రువపరచుకోవాలి. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 50ఏ (1)

5. పోలీసు స్టేషన్ ఉంచే నియోగిత రిజిస్టరులో అరెస్టుకు సంబంధించిన సమాచారాన్ని, అరెస్ట్ గురించి ఎవరికి తెలియజేశారు అనే అంశాలను నమోదు చేసినట్లు ధ్రువపరచుకోవాలి.

6. అరెస్ట్ కాబడే వ్యక్తి యొక్క శరీరంపై ఏమైనా గాయాలను అరెస్ట్‌చేసే సమయంలో కనుగొంటే... ఆ వివరాలను అరెస్ట్ మెమోలో నిర్థిష్టంగా పేర్కొన్నాలి. అరెస్టయిన వ్యక్తికి వైద్యపరీక్షలు నిర్వహించాలి.

7. అసాధారణ సందర్భాలలో మినహా సూర్యాస్తమయం తర్వాత సూర్యోదయానికి ముందు ఏ మహిళనూ అరెస్ట్ చేయకుడా జాగ్రత్త వహించాలి. (నేర శిక్షాస్మృతి సెక్షన్ 46 (4).

8. మహిళను అరెస్ట్‌చేసే సమయంలో మహిళా పోలీసు అధికారి తోడుగా ఉండేలా చూసుకోవాలి. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 46 (4))

9. బాలుడు / బాలికను అరెస్ట్ చేసేటపుడు ఎట్టి పరిస్థితుల్లోనూ బలప్రయోగం చేయకూడదు లేదా కొట్టకూడదు. ప్రముఖ పౌరుల సమక్షంలో జువెనైల్స్‌ను, బాలలను అరెస్ట్ చేయవచ్చు.

10. అరెస్టవుతున్న వ్యక్తి యొక్క మానవ గౌరవాన్ని పరిరక్షించాలి. అరెస్టయిన వ్యక్తిని బహిరంగంగా చూపించడం లేదా ప్రదర్శించడాన్ని అనుమతించరాదు.

11. అరెస్టయిన వ్యక్తి యొక్క మానవ గౌరవాన్ని తగినవిధంగా గౌరవిస్తూ సదరు వ్యక్తిని సోదా చేయాలి. అనవసర బలప్రయోగాన్ని నివారించాలి. సదరు వ్యక్తి యొక్క ఏకాంత హక్కును గౌరవించాలి. మహిళను మరో మహిళ చేత మాత్రమే సోదా చేయించాలి. సోదా చేసేటప్పుడు కచ్చితంగా సభ్యతను పాటించాలి. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 51 (2))

12. బెయిల్ ఇవ్వదగిన నేరం అయినపక్షంలో బెయిల్‌పై విడుదలయ్యేందుకు అతడు / ఆమెకు ఉన్న హక్కును

అరెస్టయిన వ్యక్తికి తెలియజేయాలి. దీనివల్ల అతడు / ఆమె జామీను కోసం ఏర్పాట్లు చేసుకొనే అవకాశం ఉంటుంది.

13.అరెస్టు, నిర్బంధించిన ప్రదేశం గురించి పోలీసు కంట్రోల్ రూమ్, జిల్లా / రాష్ట్ర హెడ్ క్వార్టర్స్‌కు తెలియజేయాలి.

## చేయకూడనివి

1. నిర్వహించిన దర్యాప్తు ఆధారంగా ఏదైనా విచారించదగిన నేరంలో ఏదైనా వ్యక్తి చిక్కుకున్నట్లు, అతడు / ఆమెను అరెస్టు చేయవలసిన అవసరం ఉందని సమంజసమైన రీతిలో సంతృప్తి చెందినపుడు తప్ప ఏ వ్యక్తినీ వారంటు లేకుండా అరెస్ట్ చేయరాదు. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 41)

2. నేరం జరగడాన్ని ఇతర విధంగా నిరోధించలేనపుడు తప్ప ఏ వ్యక్తినీ అరెస్ట్ చేయరాదు. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 151)

3. అరెస్టయిన వ్యక్తిని నిగ్రహించడానికి

అవసరమైనదానికన్నా ఎక్కువ బలప్రయోగం చేయరాదు. (నేరశిక్షాస్మృతి, సెక్షన్ 49 మరియు భారత రాజ్యాంగంలోని అధికరణ 21)

4. కేసుతో సంబంధమున్న 15 సం॥ల వయసులోపు బాలబాలికలను పోలీసు స్టేషన్‌కు పిలవకూడదు. అటువంటివారిని వారి ఇంటివద్ద మాత్రమే పోలీసు అధికారి ప్రశ్నించాలి. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 160 (1)

5. మేజిస్ట్రేట్ యొక్క స్పష్టమైన అదేశాలు లేకుండా అరెస్టయిన వ్యక్తిని 24 గంటలకన్నా ఎక్కువకాలం నిర్బంధించకూడదు. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 57)

6. అరెస్టయిన వ్యక్తికి చేతిబేడీలు, సంకెళ్ళు, వేయరాదు. కారణాలను రికార్డుచేసి, సంకెళ్ళు వేయడానికి న్యాయస్థానం నుంచి ఆదేశాలు పొందినపుడు ఆవిధంగా చేయవచ్చు.

# అధ్యాయం-2

# నిర్బంధం (డిటెన్షన్)

ఏదైనా వ్యక్తిని ప్రశ్నించడం, గుర్తింపును తనిఖీ చేయడం, ఆల్కహాల్ స్థాయిని పరీక్షించడం మొదలైన వాటికోసం పోలీసులు నిర్బంధించడం పోలీసు సంరక్షణ (కస్టడీ) క్రిందకు వస్తుంది. అందువల్ల రాజ్య సంరక్షణలో ఉన్నట్లు పరిగణించపబడతారు. తన సంరక్షణలోని వ్యక్తులందరి మానవహక్కుల పరిరక్షణకు భరోసా నివ్వవలసిన బాధ్యత రాజ్యానిదే.

## చేయవలసినవి

1. ఏదైనా వ్యక్తిని ప్రశ్నించడానికి పోలీసు స్టేషన్‌కు రప్పించడానికి లిఖితపూర్వక ఆదేశాన్ని పంపించాలి. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 160 (1))
2. పోలీసులు ఏదైనా వ్యక్తిని నిర్బంధించినప్పుడు అతడు / ఆమె జాడ, ఉనికిని అతడు / ఆమె

కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు తెలుసునని ధ్రువపరచుకోవాలి.

3. పోలీసు స్టేషన్‌లో ఏ వ్యక్తినైనా నిర్బంధించినపుడు జనరల్ డైరీలో తగినవిధంగా నమోదుచేసినట్లు ధ్రువపరచుకోవాలి.

4. పోలీసు నిర్బంధంలో ఉన్న ఏ వ్యక్తికైనా అవసరమైనపుడు సత్వర వైద్య సేవలందించాలి.

5. సాధారణంగా మానవుడికి ఇవ్వదగిన గౌరవంతో నిర్బంధితులందరినీ చూడాలి.

## చేయకూడనివి

1. నిర్బంధంలో ఉన్న ఏ వ్యక్తినీ హింసకు లేదా క్రూరత్వానికి లేదా అమానుషత్వానికి లేదా అవమానానికి లేదా శిక్షలకు గురిచేయరాదు.

2. నిర్బంధంలో ఉన్న ఏ వ్యక్తినీ నేరాన్ని అంగీకరించమని, ఇతర విధంగా స్వీయ నేరారోపణ

చేసుకునేవిధంగా, లేదా, ఏదైనా ఇతర వ్యక్తి వ్యతిరేకంగా సాక్ష్యమివ్వమని బలవంతం చేయరాదు.

3. దర్యాప్తు పేరుతో ఏ వ్యక్తినీ సుదీర్ఘకాలం నిర్బంధించరాదు. ఇది దోషపూరితమైన నిర్బంధం, వేధింపులుగా పరిగణించబడుతుంది.

❖❖❖

# అధ్యాయం-3

## మహిళల పరిరక్షణ

భారత రాజ్యాంగం మహిళలకు సమానత్వపు హక్కుకి హామీనిస్తోంది. భారతదేశంలో చట్టాల అమలులో మహిళలపై నేరాలు ఎల్లప్పుడూ చాలా కీలక సమస్యగానే నిలుస్తున్నాయి.

(2007వ సం॥లో దేశంలో ఐ.పి.సి మరియు ఎస్.ఎల్.ఎల్. క్రింద మహిళలపై నేరాలు 1,85,312 నేర సంఘటనలు నమోదయ్యాయి)

### చేయవలసినవి

1. ఒక మహిళను మరో మహిళ మాత్రమే ఏకాంతాన్ని, సభ్యత నం పాటిస్తూ సోదా చేసేలా ధ్రువీకరించుకోవాలి. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 51 (2))

2. మహిళా అనుమానితురాలిని పోలీసు స్టేషన్‌లో వేరే లాకప్‌లో ఉంచేలా జాగ్రత్త వహించాలి.

3. A total of 1,85,312 incidents of crime against women (both under IPC and SLL) were reported in the country during 2007

3. మహిళను అరెస్ట్ చేసేటప్పుడు సాధ్యమైనంతవరకు మహిళా పోలీసు అధికారి తోడుగా ఉండాలి. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 51 (2))

4. మీ దృష్టికి వచ్చిన గృహహింస సంఘటనను ఎన్.హెచ్.ఓకు నివేదించాలి.

5. నేర బాధిత మహిళలపట్ల, ముఖ్యంగా అత్యాచారం, పీడన, గాయాలకు గురైన మహిళలపట్ల, సానుభూతిలో వ్యవహరించాలి. వారి ఏకాంతాన్ని తగినవిధంగా మన్నించాలి.

6. గృహహింస కేసుల్లో బాధిత మహిళలకు రక్షణ ఆదేశాల ద్వారా ఉపశమనం పొందవచ్చుని, అది వారి హక్కు అని వారికి తెలియజేయాలి. (గృహహింస నుంచి మహిళల పరిరక్షణ చట్టం, 2005 సెక్షన్ 5)

4. Section 5 of the Protection of Women From Domestic Violence Act, 2005

## చేయకూడనివి

1. నేరంతో సంబంధం ఉన్న మహిళను పోలీస్ స్టేషన్‌కు (సమన్) చేయరాదు పిలిపించరాదు. ఆమె ఇంటివద్ద మాత్రమే ఆమెను ప్రశ్నించాలి. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 160 (1))

2. అసాధారణ పరిస్థితుల్లో మినహా ఏదైనా మహిళను సూర్యాస్తమయం తర్వాత సూర్యోదయానికి ముందు అరెస్ట్ చేయరాదు. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 46 (4)).

❖❖❖

# అధ్యాయం-4

## బాలల పరిరక్షణ

భారత రాజ్యాంగంలోని మూడోభాగం (ప్రాథమిక హక్కులు), నాలుగో భాగం (ఆదేశిక సూత్రాలు)లలో బాలల బ్రతుకు, అభివృద్ధి, సంరక్షణకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. కాగా బాలల న్యాయం (బాలల సంరక్షణ మరియు అభివృద్ధి) చట్టం 2000లో 10 సం॥ల వయసులోపు బాలల పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఏకరీతి చట్టబద్ధ ఏర్పాటు ఉంది.

### చేయవలసినవి:

1. బాలలను మర్యాదగా చూడాలి. పోలీసులు సివిల్ దుస్తుల్లో ఉన్నపుడు దర్యాప్తు చేయడానికి ప్రాధాన్యమివ్వాలి.
2. బాలుడు / బాలికను దర్యాప్తు చేయాలంటే అతడు / ఆమె సాధారణంగా నివసించే చోటే ప్రశ్నించాలి. (నేర శిక్షా స్మృతి సెక్షన్ 160)

3. చట్టంతో ఘర్షణపడుతున్న బాలుడిని పోలీసులు నిర్బంధించిన వెంటనే అతనిని ప్రత్యేక జువెనైల్ పోలీసు యూనిట్‌కు లేదా నియుక్తుడైన పోలీసు అధికారికి అప్పగించాలి. (జువైనల్ జస్టిస్ కేర్ అండ్ ప్రొటెక్షన్ యాక్ట్ 2000 సెక్షన్ 10)

4. అరెస్ట్ చేసినపుడు తదుపరి చర్యను నిర్ణయించుకోవడానికి ముందు సదరు బాలుడి వయసును తనిఖీ చేసుకోవాలి.

5. బాలుడు/బాలికను అరెస్ట్ చేసినపుడు ఎటువంటి జాప్యం లేకుండా బాలల న్యాయస్థానంలో ప్రవేశపెట్టాలి. గరిష్ఠంగా 24 గంటలు మించరాదు. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 57)

6. బాలల కర్మాగారాలు, మైన్స్, ప్రమాదకర పరిస్థితుల్లో ఉపాధి పొందడం నిషిద్ధం. (భారత రాజ్యాంగంలోని 24వ అధికరణ). అటువంటి సంఘటనలను గుర్తించి సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేయాలి. (బాల కార్మిక నిషేధం మరియు క్రమబద్ధీకరణ చట్టం 1986 సెక్షన్ 3)

7. బానిసత్వంలో మగ్గిపోతున్న బాలుడు / బాలికను విడిపించే చర్యలు చేపట్టాలి. (వెట్టి చాకిరీ వ్యవస్థ (నిషేధ) చట్టం 1976)

8. హిందూ వివాహచట్టం 1955 బాల్య వివాహాలను నిషేధించింది. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి.

### చేయకూడనివి

1. బాలికను ప్రశ్నించడానికి పోలీస్ స్టేషన్‌కు పిలువకూడదు. (నేరశిక్షాస్మృతి సెక్షన్ 160)

2. పదిహేనేళ్ళ వయస్సులోపు బాలుడిని ప్రశ్నించడానికి పోలీసు స్టేషన్‌కు పిలువకూడదు. (నేరశిక్షాస్మతి సెక్షన్ 160)

3. బాలుడు / బాలికను పోలీసు లాకప్‌లో ఉంచరాదు. (బాలల న్యాయచట్టం 1986 సెక్షన్ 18)

4. ఏడేళ్ళ వయసులోపు బాలలను అరెస్ట్ చేయరాదు. (ఐ.సి.సి. సెక్షన్ 82 ప్రకారం ఏడేళ్ళలోపు బాలలు చేసేవి నేరాలుకావు)

5. అరెస్టయిన బాలుడు / బాలిక గుర్తింపు వివరాలను మీడియాకు వెల్లడించరాదు.

6. మైనర్ కాని వ్యక్తితోబాటు బాలుడు / బాలికపై చార్జిషీటు దాఖలు చేయకూడదు. సదరు చార్జిషీటు ఒకే నేరానికి చెందినదైనప్పటికి పెద్ద వయసు వ్యక్తితో పాటు బాలలను చేర్చకూడదు.

4. Nothing is an offence which is done by a child under seven years of age. (S.82 IPC)

# అధ్యాయం-5
# ఎస్సీ/ఎస్టీల హక్కుల పరిరక్షణ

భారతదేశ జనాభాలో ఎస్సీ, ఎస్టీలు 24 శాతానికి పైగా ఉన్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలు 16 శాతానికి పైగానూ, ఎస్టీలు ఎనిమిది శాతం కన్నా ఎక్కువగానూ ఉన్నారు.

ఎస్సీలు, ఎస్టీలపై నేరాలను నిరోధించడానికి, నిరుత్సాహ పరచడానికి ఉద్దేశించిన ప్రత్యేక చట్టమే షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం, 1989.

## చేయవలసినవి

1. ఎస్సీ/ఎస్టీ జాతులకు చెందిన వ్యక్తులను చట్టంముందు సమానంగా పరిగణించాలి. (భారత రాజ్యాంగం, అధికరణ 14)

2. పైన పేర్కొన్న చట్టంక్రింద నేరంగా పరిగణించబడే సంఘటన జరిగినపుడు దానికి సంబంధించిన మొత్తం సమాచారాన్ని సంబంధిత పోలీస్‌స్టేషన్ ఆఫీసర్ ఇన్-ఛార్జ్‌కు తెలియజేయాలి.

3. పైన పేర్కొన్న చట్టం ప్రకారం ఎస్సీ/ఎస్టీ జాతులవారికి సంక్రమిస్తున్న హక్కులు, పరిరక్షణలపై మీ అధికార పరిధిలో ఉన్న ఎస్టీ/ఎస్టీ జాతుల ప్రజలకు తెలియజేయాలి.

## చేయకూడనివి

1. ఏ పౌరుడిపైనా కులం ఆధారంగా వివక్ష ప్రదర్శించరాదు. (భారత రాజ్యాంగం, అధికరణ 15)

2. కస్టడీలోకి తీసుకున్న వ్యక్తులను అవమానాలకు గురిచేయరాదు. మరీ ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీలకు చెందినవారిపై అటువంటి చర్యలకు పాల్పడరాదు. (భారత రాజ్యాంగం, అధికరణ 21)

3. అంటరానితనాన్ని పాటిస్తూ ప్రోత్సహించేందుకు ఏ ఒక్కరినీ అనుమతించరాదు. (భారత రాజ్యాంగం, అధికరణ 17)

# అధ్యాయం-6

## వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ

వయసు పెరగడం సహజ ప్రక్రియ. ఇది మానవ జీవనయానంలో తప్పనిసరిగా జరిగేదే. పెరిగే వయసు సవాళ్ళను కూడా మోసుకొస్తుంది. శరీర అవయవాల పని సామర్థ్యం క్షీణించడం దీనికి ప్రదాన కారణం. వీరి హక్కులను పరిరక్షించవలసిన నైతిక బాధ్యయత పౌరులందరికీ, ముఖ్యంగా పోలీసులకు ఉంది. (వయో వృద్ధుల జాతీయ విధానం ప్రకారం 60 సం॥లు, అంతకంటే ఎక్కువ వయసుగలవారు వయోవృద్ధులు).

### చేయవలసినవి

1. వయోవృద్ధులైన తల్లి మరియు తండ్రి తమను తాము పోషించుకొనే స్థితిలో లేనపుడు వారిని పోషించడం వారి పిల్లల కర్తవ్యం. (నేర శిక్షాస్మృతి సెక్షన్ 125)

6. The National Policy of Older Persons recognizes a person who is 60 years of age and above as a Senior Citizen.

2. వయోవృద్ధులకు హాని జరిగే అవకాశం ఎక్కువ కనుక మీ పరిధి / బీట్‌లో ఉన్న వయో వృద్ధులను క్రమం తప్పకుండా కలవాలి.

3. వయో వృద్ధులను అనివార్యంగా అరెస్ట్ చేసినపుడు వారిపై తగిన దయాగుణంతో వ్యవహరించాలి. సాధ్యమైనంత త్వరగా వైద్య పరీక్షలు చేయించాలి.

**చేయకూడనివి:**

1. సంపూర్ణంగా అవసరమైతే తప్ప ఏ వయోవృద్ధుడినీ అరెస్ట్ చేయరాదు లేదా నిర్బంధించరాదు.

2. శాంతి భద్రతల సమస్యలలో చిక్కుకున్న వయోవృద్ధులపట్ల కరకుగా, కఠినంగా వ్యవహరించరాదు.

# అధ్యాయం-7

## మైనారిటీల హక్కుల పరిరక్షణ

మతం ఆధారంగా వివక్షను ప్రదర్శించడాన్ని భారత రాజ్యాంగంలోని అధికరణలు 14, 15,16 నిషేధించాయి. మైనారిటీల విద్యా, సాంస్కృతిక హక్కుల గురించి అధికరణలు 29, 30 వివరించాయి.

(మత పరమైన మైనారిటీల గురించి మాత్రమే ఈ అధ్యాయంలో ప్రస్తావిస్తున్నాం)

### చేయవలసినవి

1. మైనారిటీలకు సంబంధించిన అంశాలను తగిన జాగ్రత్తతో, సున్నితమైన రీతిలో పరిశీలించాలి.
2. ప్రార్థనా స్థలాలను క్రమం తప్పకుండా సందర్శించాలి. మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించడానికి ప్రయత్నించే వారిపై ఓ కన్నేసి ఉంచాలి.

7. The Chapter refers only to Religious minorities

3. పండుగ సమయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి. మతపరంగా సున్నితమైన ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

4. మైనారిటీలకు సంబంధించిన ఇళ్ళు, ప్రార్థనా స్థలాలు, సంస్థలను సందర్శించేటపుడు వారి మనోభావాలకు, మతాచారాలకు తగిన గౌరవం ఇవ్వాలి.

5. మైనారిటీ ప్రముఖులను క్రమం తప్పకుండా కలుస్తూ ఉండాలి. ఘర్షణ సమయాల్లో వారి మద్దత్తు అక్కరకొస్తుంది.

6. ప్రజలు ఏ మతాన్నైనా ఆచరించే స్వేచ్ఛను అనుభవిస్తున్నారని రూఢి పరచుకోవాలి. (భారత రాజ్యాంగం అధికరణ 25 (1)

7. అన్ని మతాలకు చెందిన మతపరమైన ముఖ్యవ్యక్తుల పట్ల గౌరవభావంతో ఉండాలి.

## చేయకూడనివి

1. ఏ మతానికి సంబంధించిన అంశాలను పరిశీలిస్తున్నా ఎటువంటి పక్షపాతాన్నీ ప్రదర్శించరాదు.
2. మత ప్రాతిపదికన పౌరులపట్ల వివక్షను ప్రదర్శించరాదు. (బారత రాజ్యాంగం, అధికరణ 15(1), (2))
3. మతపరమైన అంశాలకు సంబంధించిన ఏదైనా సమాచారం / ఫిర్యాదుపై చర్యను నిర్లక్ష్యం లేదా జాప్యం చేయరాదు.

# అధ్యాయం-8
# వెట్టిచాకిరీ / బలవంతపు నౌకరీ మరియు పోలీసింగ్

భిక్షాటన, అదేవిధమైన ఇతర రూపాల్లోని బలవంతపు నౌకరీని భారత రాజ్యాంగంలోని 23వ అధికరణ నిషేధించింది. వెట్టి చాకిరీ చేస్తున్నవారిని గుర్తించి విడుదల చేయించడం; విముక్తి పొందిన వెట్టీ కార్మికులకు పునరావాసం కల్పించడం సంబంధిత రాష్ట్రప్రభుత్వాల బాధ్యత అని వెట్టి చాకిరీ వ్యవస్థ (నిర్మూలన) చట్టం, 1976 స్పష్టం చేస్తోంది.

## చేయవలసినవి

1. మీ ప్రాంతం / బీట్‌లో బలవంతపు / వెట్టిచాకిరీ చేయించుకొనే విధానాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. దీనిపై ఆరోపణలు వచ్చినపుడు సత్వరం జిల్లా అధికారుల దృష్టి తీసుకెళ్ళాలి.
2. విడుదలయిన కార్మికులను పని ప్రదేశం నుంచి

సురక్షిత ప్రాంతానికి తరలించడంలో జిల్లా అధికారులకు సాయపడాలి.

3. బాలలు, మహిళలు, మైనారిటీలు ఎస్సీ / ఎస్టీలకు చెందిన కార్మికులు సమాజంలోని బలహీన వర్గాలవారికి చెందినవారైతే (వివిధ చట్టాల క్రింద) తగిన చర్యలు తీసుకోవాలి.

**చేయకూడనివి:**

1. వెట్టిచాకిరీ వ్యవస్థ (నిర్మూలన) చట్టంలోని నిబంధనల క్రింద ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు సరైన విచారణ నిర్వహించకుండా కార్మికులను విడుదల చేయరాదు.
2. ఆర్థిక వ్యవహారాలను పరిష్కరించడంలో జోక్యం చేసుకోరాదు.
3. వెట్టి కార్మికులు ఉండటం గురించి విచారణ సమయంలో తీర్పునిస్తున్నరీతిలో మాట్లాడరాదు.
4. బాధిత కార్మికుల పట్ల కఠినంగా ప్రవర్తించకూడదు.

❖❖❖

# అధ్యాయం-9

## ఎన్‌కౌంటర్లు

సాయుధ నేరస్థులైన పోలీసులు మారణాయుధాలు ఉపయోగించి ప్రాణాలు తీసేవిధంగా బలప్రయోగం చేసే పరిస్థితులను పోలీసు కార్యకలాపాల పరిభాషలో సాధారణంగా ఎన్‌కౌంటర్ అని పేర్కొంటారు. ఇటువంటి పరిస్థితుల్లో పోలీసులు సాధారణంగా ఆత్మరక్షణకోస బలప్రయోగం చేయండాన్ని అనుసరిస్తారు.

### చేయవలసినవి

1. సాయుధ క్రిమినల్స్/నేరస్థులు ఎదురుపడినపుడు ముందుగా వారిని సవాలు చేయాలి, లొంగిపొమ్మని కోరాలి.

2. దాడి చేస్తున్న క్రిమినల్స్/నేరస్థుల చర్యలనుంచి మిమ్మల్ని, ఇతరులను రక్షించేందుకు మాత్రమే ఆత్మరక్షణార్థం బలప్రయోగం చేయాలి. వారి

చర్యలు మీకు లేదా ఇతరులకు మరణాన్ని లేదా తీవ్ర గాయాలను కలుగజేస్తాయని భయపడేందుకు సమంజసమైన కారణంగా నిలవాలి. (ఐ.పి.సి. సెక్షన్ 97).

3. దాడిచేసే నేరస్థులు / క్రిమినల్స్ యొక్క ఏదైనా చర్య లేదా అటువంటి బెదిరింపు శరీరానికి అపాయకరమని భయపడేందుకు సమంజసమైన కారణాలు ఉన్నపుడు మాత్రమే ఆత్మ రక్షణార్థం బలప్రయోగం ప్రారంభం కావాలి. శరీరానికి అపాయం ఉందని భయం కొనసాగుతున్నంతకాలం మాత్రమ ఆత్మరక్షణ కోసం బలప్రయోగాన్ని కొనసాగించాలి. (ఐ.పి.సి. సెక్షన్ 102)

4. నేరస్థులు / క్రిమినల్స్ చేసే దాడి మీకు లేదా ఇతరులకు మరణాన్ని లేదా తీవ్ర గాయాలను కలుగజేస్తుందని భయపడడానికి సమంజసమైన కారణాలున్నపుడు మాత్రమే వారిని చంపేందుకు లేదా ఏదైనా హాని చేసేందుకు వారిపై

ఆత్మరక్షణార్థం బలప్రయోగం చేయాలి. (ఐ.పి.సి. సెక్షన్ 100)

## చేయకూడనివి

1. నేరస్థులు / క్రిమినల్స్ ఆయుధాలు కలిగి ఉండటాన్ని చూడగానే వారిపై కాల్పులకు ఉపక్రమించరాదు.

2. మితమీరిన బలప్రయోగం చేయరాదు. దాడిచేసే నేరస్థులు / క్రిమినల్స్ ఉపయోగించే బలప్రయోగం యొక్క స్వభావం, పరిణామాలకు అనుగుణంగానే మీరుచేసే బలప్రయోగం యొక్క స్వభావం, పరిణామం ఉండాలి.

3. మిమ్మల్ని, ఇతరుల్ని రక్షించుకొనేందుకు అవసరమైన దానికన్నా ఎక్కువ హానిచేసే విధంగా దాడిచేసే నేరస్థులు / క్రిమినల్స్‌ను గురిచేసేవిధంగా బలప్రయోగం చేయరాదు. (ఐ.పి.సి. సెక్షన్ 99)

❖❖❖

# అధ్యాయం-10

## ఉగ్రవాదం మరియు పోలీసింగ్

ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసుల నుంచి సమతుల్య స్పందన రావలసి ఉన్న తీవ్ర శాంతి భద్రతల అంశం ఉగ్రవాదం. దీనిని ఎదుర్కొనేందుకు పోలీసులు నిర్వహించే కార్యకలాపాల్లో ఉగ్రవాద సంఘటనల దర్యాప్తు, ఉగ్రవాదులను అరెస్ట్ చేయడానికి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్, రోడ్ ఓపెనింగ్ పార్టీ డ్యూటీ, పౌరులను సోదాచేయడం, చెక్‌పాయింట్ (నాకా) డ్యూటీ మొదలైనవి ఉంటాయి.

### చేయవలసినవి:

1. మీ ప్రాంతంలోని స్థానికులతో సత్సంబంధాలు కొనసాగించండి. ఉగ్రవాదుల గురించి, వారి కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది.

అతిత్వరగా మారిపోయే శాంతిభద్రతల పరిస్థితుల్లోని ఉద్రిక్తతలను సడలించేందుకు కూడా దోహదపడుతుంది. ఉగ్రవాదుల తాకిడి ఉన్న ప్రాంతాల్లో పోలీసు చర్యలవల్ల ఉద్రిక్త వాతావరణం ఏర్పడుతూ ఉంటుంది.

2. ఇళ్ళల్లో సోదాలు నిర్వహించేటపుడు స్థానిక ప్రతినిధులను వెంటతీసుకెళ్ళాలి. వారి భద్రతకు భరోసా ఇవ్వాలి.

3. బహిరంగ స్థలాల్లో పౌరులను భౌతికంగా సోదా చేసేటపుడు వారికి తగిన గౌరవం ఇవ్వాలి.

4. మహిళను మహిళా పోలీసు సిబ్బంది మాత్రమే సోదా చేయాలి. సోదా చేసేటపుడు సభ్యతను పాటించాలి.

5. తనిఖీలు, చెక్ పాయింట్ డ్యూటీల సమయంలో మహిళలకు అత్యంత గౌరవం ఇవ్వాలి.

6. వయోవృద్ధులు, బాలలపట్ల సానుభూతితో వ్యవహరించాలి.

7. అరెస్టయిన నేరస్థుడు / క్రిమినల్ విషయంలో హక్కులను అమలు చేసినట్లుగానే ఉగ్రవాదులు అరెస్టయినపుడు కూడా వ్యవహారించాలి.

8. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా చర్య తీసుకోవడానికి ముందు వారిని ఛాలెంజ్ చేసి లొంగిపొమ్మని కోరాలి. మరణం లేదా తీవ్రగాయాల భయం సమంజసమైనది అయినపుడు మాత్రమే ఆత్మరక్షణకోసం బలప్రయోగం చేయాలి.

9. పోలీసు కార్యకలాపాల సమయంలో పౌరులకు, వారి ఆస్తులకు నష్టం కనిష్ఠస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

**చేయకూడనివి:**

1. ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్లు/సెర్చ్ ఆపరేషన్ సమయాల్లో పౌరులను కవచంగా వాడుకోకూడదు.

2. అరెస్టయిన ఉగ్రవాది నుంచి సమాచారాన్ని రాబట్టేందుకు హింసించరాదు.

3. ఉగ్రవాదులు లేదా అనుమానితులను చట్టవిరుద్ధంగా నిర్బంధించరాదు.

4. ఉగ్రవాద సంఘటన ఏదైనా జరిగినపుడు అతిగా స్పందించరాదు.

5. సంఘటనాస్థలం చుట్టుప్రక్కల ఉండే పౌరులను అనవసరంగా వేధించరాదు.

6. రోడ్ ఓపెనింగ్ పార్టీ డ్యూటీలు లేదా సెర్చ్ ఆపరేషన్స్ సమయాల్లో ఆహారం లేదా ఇతర సదుపాయాలు కల్పించమని స్థానికులను కోరకూడదు.

TELGU:Layout 1 03/11/11 1:15 PM Page 42

सर्वे
भवन्तु सुखिनः

**జాతీయ మానవహక్కుల కమిషన్**
ఫరీద్‌కోట్ హౌస్, కోపర్నికస్ మార్గ్,
న్యూఢిల్లీ-110 001 (భారతదేశం)
ఫోన్ : 011-25585368, ఫ్యాక్స్ : 011-23384863
ఈ-మెయిల్ : covdnhrc@nic.in వెబ్‌సైట్ : www.nhrc.nic.in